# సాక్షి విశాఖపట్నం

మంగళవారం, 16, జూన్, 2026

## జూలై 1న సింహగిరిపై వరదపాయసం

సింహాచలం : సింహగిరిపై ఉన్న వైకుంఠనా థుడి సన్నిధిలో జూలై 1న వరదపాయసం సేవ ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో జి.వెంకటరావు తెలిపారు. సింహగిరిపై మైక్రోటవర్‌కి వెళ్లే మార్గంలో ఉన్న వైకుంఠ నాథుడి సన్నిధి ప్రాంతాన్ని పరిశీలించారు. వరదపాయసం రోజు భక్తుల సౌకర్యార్థం చేయాల్సిన ఏర్పాట్లపై ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. సింహగిరిపై హిల్ టాప్ రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంకు ప్రాంతాన్ని, సమీపంలో నిరుపయోగంగానే ఉన్న గిరిజన గృహాలను, వైదిక సౌకర్యార్థం నిర్మించనున్న రామానుజకూట భవనం స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రణాళికపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే ఎల్లప్రోక్ష వాహనాల బ్యాటరీ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను పరిశీలించారు.

## న్యూస్‌రీల్

### బే సిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

మహారాణిపేట: ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదిత బే సిటీ అభివృద్ధి పనులను, ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయాన్ని కేంద్రంగా చేసుకుని దాదాపు 49 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ బే సిటీ అభివృద్ధి, బే సిటీ ఆథారిటీ ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, గ్రీన్ కారిడార్లు, పర్యాటకాభివృద్ధిపై సోమవారం కలెక్టరేట్‌లో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. జీఏఎంసీ పరిధిలోని సరఫరాచోట్ల నిర్వాహణను వేగవంతం చేయాలని, పర్యాటకుల ప్రాంతాన్ని ఇందిరా గాంధీ జూ పార్క్, కంబాలకొండల్లో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జీఏఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్ భరత్, జీసీ గొట్టిముక్క విద్యాధర తదితరులు పాల్గొన్నారు.

### నేడు గోల్ఫ్ క్లబ్‌లో యోగా వేడుకలు



మాట్లాడుతున్న జీసీ విద్యాధర

మహారాణిపేట: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ముడసర్లోవలోని ఈస్ట్ పాయింట్ కాలనీలోని గోల్ఫ్ క్లబ్ వేదికగా ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ గొట్టిముక్క విద్యాధర తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో నిర్వహిస్తున్న యోగా వేడుకలను విజయవంతం చేయడానికి అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా టీమ్‌కు అనుగుణంగా కార్యక్రమ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు, పాల్గొనే వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. యోగా కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు తీసుకుని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జనాంర్ డీఆర్వో గోవింద్, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రత్యేక రైళ్లు పొడిగింపు

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం-ఎస్ఎంవీ బెంగళూరు-విశాఖపట్నం, విశాఖపట్నం-షాలిమార్-విశాఖపట్నం మధ్య నడుస్తున్న స్పెషల్ రైళ్లు మరికొంత కాలం పొడిగించినట్లు సౌత్‌కోస్ట్ రైల్వే చీఫ్ చుక్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ వై.బాలాజీ కిరణ్ తెలిపారు. విశాఖలో ప్రతీ మంగళవారం బయలుదేరే విశాఖపట్నం-షాలిమార్(08508) స్పెషల్ రైలు సెప్టెంబరు 29వ తేదీ వరకు, షాలిమార్‌లో ప్రతీ బుధవారం బయలుదేరే షాలిమార్-విశాఖపట్నం (08507) స్పెషల్ సెప్టెంబరు 30వ తేదీ వరకు పొడిగించారు. విశాఖలో ప్రతీ శుక్రవారం బయలుదేరే విశాఖపట్నం-ఎస్ఎంవీ బెంగళూరు(08581) వీక్లీ స్పెషల్ సెప్టెంబరు 25వ తేదీ వరకు, ఎస్ఎంవీ బెంగళూరులో ప్రతీ శనివారం బయలుదేరే ఎస్ఎంవీ బెంగళూరు-విశాఖపట్నం (08581) వీక్లీ స్పెషల్ సెప్టెంబరు 26వ తేదీ వరకు పొడిగించారు.


సాక్షి ఉద్యోగ అవకాశాలు

**JOBS URGENT**

A Multinational Company Needs for VIZAG Branch

1. **Office Manager** (Gulf Return) Min 5 Years Exp.
2. **Admin Manager** (Retd./VRS) Exp in Office. Good Salary & Incentives

Cont : 98485 51846



**బహిరంగ ప్రకటన**

ఆదుపుమాలూరా, మా ప్రియులు అయిన M/s HARINI CONSTRUCTIONS మమ్ము, పెద్దమ్మ ఇచ్చిన భోగట్టా ప్రకారం మాకున్నటువంటి 3ఎకరాల, ఈ క్రింద మేరకు మద్దాపురి స్థిరస్తి 1) కాళ్ళ కుప్పల నారాయణ రావు 2) కాళ్ళ గణ్ణారావు రావు గార్లు, వారి తండ్రి కాళ్ళ అప్పారావు గారు ఎస్సెసెల నం. 9114/1979 మరి ద్వారా కొనుగోలు జరిపి, వారి తరువుకం కింద వాస్తవముగా వారి వారాల రజిస్టరుపత్రం మరియు వారి తల్లిగారు లక్ష్మమ్మ గారి పాలాసు యిచ్చిన స్థిరస్తి సర్వేనెం. 60/02/2022 ద్వారా ఇచ్చిన ఎతాంతో కొనిచ్చి మొత్తం 27 ఎం లతో వెంకటయ్యతో పాటు ఈ క్రింది స్థిరస్తిని మా ప్రియులు కొనుగోలు జరుపుకుని స్వాధీనంలోనున్నారు. కావున దీని పై సర్వత్రా, అప్పులవారు, అప్పులు, తగాదాలు, లీజు తగాదాలు ఏర్పాటా ఏవున్నచో, నేటి నుండి 7 దినములలోగా ఈ క్రింది చిరునామా వ్రాతపూర్వకముగా తెలియచేయగలరు. లేనిచో, గడువు పిమ్మట అట్టి నిర్వర్తనలు అట్లా లభించి మా ప్రియులే కొనుగోలు జరుపు స్థిరస్తిలను పై పేర్కొన్న అప్పులవారు స్వీకరించు.

మద్దాపురి: నిశాపురాలు, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ & GVMC పరిధిలో నున్న, మద్దుపురిపాలెం గ్రామం, పాత సెటిల్‌మెంటు సెర్వేనెం లోనున్నటువంటి, సి.సి. 27 లు లతో వెంకటయ్యతో 250 గజాలు ప్రాయం అయితే దీని. సి.సి.55-7-332 లు తోటి 200 ఎం ల చొప్పున కలిగిన సిసి నం.5 మరియు సిసి నం 12 మధ్యలో నిలువు ఇచ్చిన వివరాలు

M. హరి మోహన్,
Ch. వెంకటరావు రావు, న్యాయవాదులు
డోర్ నెం. 54-11-20, పిటు బజార్ గుడి ఎదురు, విశాఖపట్నం. ఫోన్ నెం. 9246625646


# సర్ షురూ..!

- ప్రారంభమైన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ
- ఇంటింటికీ బూత్ స్థాయి అధికారులు
- తొలి రోజే 21 వేల ఫారాల పంపిణీ
- తోడుగా రాజకీయ పార్టీల ప్రతినిధులు

మల్లిలపాలెంలో సర్ సర్వే పత్రాన్ని ఓటర్కు అందజేస్తున్న జీఎంసీ

మహారాణిపేట: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం జిల్లాలో అధికారికంగా ప్రారంభమైంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేపట్టారు. సోమవారం నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. తొలి రోజు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి సుమారు 21 వేల ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లకు అందజేశారు. వివరాలు నింపిన తర్వాత కొద్ది రోజుల వ్యవధిలో వాటిని తిరిగి సేకరించనున్నారు.

**1,980 మంది బీఎల్‌వోల నియామకం**

జిల్లాలో ఉన్న 20,23,009 మంది ఓటర్ల జాబితా ఆధారంగా సుమారు 1,980 మంది బీఎల్‌వోలను నియమించింది. పోలింగ్ స్టేషన్ల వారీగా కేటాయించిన ఇళ్లకు బీఎల్‌వోలు స్వయంగా వెళ్తున్నారు. వీరితో పాటు గుర్తింపు పొందిన ఎనిమిది రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) కూడా కొన్ని ప్రాంతాల్లో వర్యటించారు. ప్రతి పార్టీ నుంచి ఒక ప్రతినిధి పోలింగ్ స్టేషన్ పరిధిలో వర్యటించి, ఫారాలను భర్తీ చేయడంలో ఓటర్లకు అవసరమైన సాంకేతిక సహకారం అందించేందుకు వీలు కల్పించారు.

**మూడు సార్లు పరిశీలన..**

ఈ సమగ్ర సవరణ ప్రక్రియలో బీఎల్‌వోలు ప్రతి ఇంటికి రెండు ప్రతులు కలిగిన ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేస్తారు. ఫారం ఎలా నింపాలో ఓటరుకు వివరించి, పూర్తి చేసిన తర్వాత తిరిగి వాటిని సేకరిస్తారు. నింపిన రెండు ఫారాల్లో ఒక దాన్ని బీఎల్‌వో తన వద్ద ఉంచుకుని, రెండో దాన్ని ఓటరుకు రశీదుగా తిరిగి ఇస్తారు. బీఎల్‌వోలు వెళ్లిన సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఉంటే, ఎన్యూమరేషన్ ఫారాన్ని ఆళ్కడే ఉంచి వస్తారు. ఆ తర్వాత కూడా మరో రెండు సార్లు ఆ ఇంటిని సందర్శించి వివరాలు సేకరించేలా ప్రణాళిక రూపొందించారు. ఒకవేళ నేరుగా పిలుకకాపోతే, ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తి చేసిన తర్వాత తిరిగి యాప్‌లో అప్‌లోడ్ చేసి బీఎల్‌వోకు అందించే డిజిటల్ వెసులుబాటును కూడా కల్పించారు.

**ఓటరు సవరణ షెడ్యూల్**

ఈ సవరణ కార్యక్రమానికి సంబంధించి ఎన్నికల సంఘం ఒక స్పష్టమైన కాలపరిమితిని నిర్ణయించింది. జూలై 21న ముసాయిదా ఓటరు జాబితాలను ప్రచురించి, ఆ రోజు నుంచి ఆగస్టు 20 వరకు ముసాయిదా ఓటరు జాబితాలపై అభ్యంతరాల స్వీకరణతో పాటు కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు అవసరమైన దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ విధంగా వచ్చిన దరఖాస్తులను సెప్టెంబర్ 18 లోగా పరిష్కరిస్తారు. ఆ తర్వాత సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రకటిస్తారు.

**ఇంకా 6.32 లక్షల మందికి మ్యాపింగ్**

జిల్లాలోని మొత్తం ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా మ్యాపింగ్ ప్రక్రియ సాగుతోంది. జిల్లాలో ఉన్న మొత్తం 20.23 లక్షల మంది ఓటర్లలో ఇప్పటివరకు 13,90,310 మందికి (68.72 శాతం) మ్యాపింగ్ పూర్తయింది. ఇంకా 31.28 శాతం అంటే దాదాపు 6,32,699 మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కావాల్సి ఉందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

**'ఫారం-2' భర్తీపై అవగాహన అవసరం**

ఈ సవరణ ప్రక్రియలో ప్రతి ఓటరు విధిగా ఎన్యూమరేషన్ 'ఫారం-2'ను పూరించి ఎన్నికల కమిషనకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ బాధ్యతలను క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలకు అప్పగించారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరక్షరాస్యులు, వనరుల నిమిత్తం ఉదయాన్నే బయటకు వెళ్లే సామాన్యులకు ఈ పారాల్లోని సాంకేతిక వివరాలు పూర్తి చేయడంపై మరింత అవగాహన కల్పించాల్సి ఉంది. అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరిస్తూ ఓటర్లకు అవగాహన కల్పిస్తే, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రంగా ఉండేందుకు వీలవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కలెక్టరేట్ సాక్షిగా ఆకలి కేకలు

- గత్యంతరం లేని పరిస్థితిలో ఆందోళనలు
- కేజీహెచ్, ఏఎంసీ అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి 13 నెలలుగా అందని జీతాలు
- మూడో సారి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఏఎఫ్‌టీయూసీ నాయకులు

మహారాణిపేట: వైద్య, విద్యా రంగాల్లో కీలకమైన సేవలందిస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి అత్యంత ఆగమ్యగోచరంగా మారింది. నెలల తరబడి జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి నెలకొంది. తమకు న్యాయం చేయాలంటూ సోమవారం కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఉద్యోగులు అధికారులకు మొరపెట్టుకున్నారు.

**కేజీహెచ్, ఏఎంసీ సిబ్బంది ఆవేదన**

కేజీహెచ్, ఆంధ్రా మెడికల్ కాలేజీలలో జనరల్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఎంపికై, 13 నెలలుగా విధిగా కేటగిరిలో విధులు నిర్వహిస్తున్న 96 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా జీతం అందలేదు. ఎనిమిది నెలలకు పైగా ఇబ్బు గడవడమే కష్టంగా మారడంతో, జీతాలు వస్తాయనే ఆశతో ఇంతకాలం విధులు నిర్వహించినట్టు ఉద్యోగులు వాపోయారు. ఈ సమస్యపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడం ఇది మూడోసారి అయినప్పటికీ, అధికారులు ఎలాంటి స్పందన చూపక పోగా కొందరు అసహనం ప్రదర్శించారని ఉద్యోగులు ఆరోపించారు. ఇన్‌చార్జ్ మంత్రి, కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ఇండస్ట్రియల్ పొల్యూషన్ లక్ష్యాలతో ప్రతి సోమవారం సైక్లింగ్ డే గా ఆచరించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**అనుమతులు వచ్చినా కొందరు అధికారులు పైలేను ముందుకు కదపకుండా తొక్కిపెట్టడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.**

**6 నెలలుగా జీతాల్లేవు:** మరోవైపు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 20 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా గత 6 నెలలుగా జీతాలు అందడం లేదు. జీతాలు లేక ఇబ్బంది పడుతున్నా.. బయటకు చెబితే ఎక్కడ ఉద్యోగాలు ఊడిపోతాయో అన్న భయంతో నిశ్శబ్దంగా పనిచేస్తున్నామని, చివరకు సహనం నశించి, ఏఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. గణేష్ నేతృత్వంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఫ్‌టీయూ నేత గణేష్ మాట్లాడుతూ.. ఆకలితో అలమటిస్తున్న ఉద్యోగుల సమస్యను కలెక్టర్ ప్రత్యేక దొరవు తీసుకుని, తక్షణమే బకాయి జీతాలు విడుదలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు.

## జీవీఎంసీలో మళ్లీ సైక్లింగ్ డే..

సైకిల్‌పై జీవీఎంసీకి వస్తున్న కమిషనర్

దాబాగార్డెన్స్: జీవీఎంసీ పరిధిలో ప్రతి సోమవారం సైక్లింగ్ డేని స్వచ్ఛందంగా ఆచరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం తన అధికారిక నివాసం నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి సైకిల్‌పై వచ్చారు. ఆయనతో పాటు జీవీఎంసీ సిబ్బంది కూడా సైకిళ్లపైనే కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రతి సోమవారం సైక్లింగ్ డే గా ఆచరించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## వినతులకు నాణ్యమైన పరిష్కారం

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, చిత్రంలో జేసీ విద్యాధరి

మహారాణిపేట: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు నుంచి అందే వినతులపై సమగ్ర విచారణ జరిపి, సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. సంక్లిష్టమైన పిర్యాదులను అధికారులు స్వయంగా పరిశీలించి నివేదికలను పార్టీలో అప్డేట్ చేయాలని, బాధ్యత నుంచి తప్పుకోవడాన్ని సహించేది లేదని, ప్రజల నుంచి మొత్తం 325 వినతులు రాగా.. వాటిలో రెవెన్యూ శాఖవి 104, జీఏఎంసీవి 68, పోలీసు శాఖవి 34, ఇతర శాఖలవి 119 ఉన్నాయి. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ గొట్టిముక్క విద్యాధరి, ఇన్‌చార్జ్ డీఆర్వో గోవింద్, ఆర్డీలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్, ఏడీసీ సత్యవాణి తదితరులు వినతులను స్వీకరించారు.

**జీఏఎంసీ పీజీఆర్ఎస్‌కు 115 వినతులు**

దాబాగార్డెన్స్: జీఏఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి మొత్తం 115 వినతులు అందాయి. జీఏఎంసీ అదనపు కమిషనర్ డీవీ రమణమూర్తి, ఎస్ఎస్ వర్యలతో కలిసి కమిషనర్ కేతన్‌గార్గ్ అర్జీదారుల నుంచి పిర్యాదులను స్వీకరించారు. వచ్చిన వినతులలో పట్టణ ప్రణాళికా విభాగానికి అత్యధికంగా 49 వినతులు రాగా.. ఇంజనీరింగ్ సెక్షన్‌కు 28, రెవెన్యూ సెక్షన్‌కు 21, ప్రజారోగ్య విభాగానికి 8, ఇతర విభాగాలకు మరో 9 పిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.నల్లనయ్య, జాయింట్ డైరెక్టర్ డి.విజయభారతి, ప్రధాన ఇంజనీర్ వీవీవీ సత్యనారాయణరావు, కార్యదర్శి రమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కాంక్రీట్ పరిశోధనల్లో ఇన్స్టూవారెబ్‌కు గుర్తింపు

అమెరికన్ కాన్సుల్ జనరల్ లారా బివియమ్స్‌తో ఇన్స్టూవారెబ్ సంస్థ పైరైక్టర్లు కాశిదాసు, భానుమతి

అల్లిపురం: న్యూక్లియర్ విద్యుత్ కేంద్రాల్లో రేడియేషన్ ప్రభావంతో దెబ్బతిలంటున్న కాంక్రీట్ నిర్మాణాలకు శాస్త్రీత పరిష్కారం కనుగొనే దిశగా విశాఖకు చెందిన ఇన్స్టూవారెబ్ సంస్థ చేపట్టిన పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని ఫౌండర్ పైరెక్టర్లు భానుమతి, కాశిదాసు తెలిపారు. సోమవారం వారు విశాఖలో మీడియా తో మాట్లాడారు. న్యూయార్క్, ఐసిఇ వర్యలాలు, పారిశ్రామిక ఉపఉత్పత్తులైన ఎమర్జర్‌సీల నియోగించడం ద్వారా కాంక్రీట్ మన్నికను పెంచే అంశంపై నాలుగు దశాబ్దాలుగా పరిశోధనలు చేసి.. వినూత్న విధానాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. దీని ద్వారా కాంక్రీట్ బలం, సాంద్రత, మన్నిక పెరగడంతో పాటు రేడియేషన్ నిరోధకత కూడా మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తమ పరిశోధనలను తదుపరి దశకు తీసుకెళ్లేందుకు అమెరికాలోని ఇదాహో నేషనల్ లాబొరేటరీ శాస్త్రవేత్తలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు.

## భోగాపురం భూములపై సమగ్ర విచారణ జరపాలి

నేషనల్ క్రిస్టియన్ బోర్డు జాతీయ అధ్యక్షుడు జాన్ మాన్యు



మాట్లాడుతున్న జాన్ మాన్యు

దాబాగార్డెన్స్: భోగాపురం ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో జీఏటా, ప్రభుత్వ భూముల విషయంలో అక్రమాలు జరిగినవే ఆరోపణలు నేపథ్యంలో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని నేషనల్ క్రిస్టియన్ బోర్డు జాతీయ అధ్యక్షుడు, నేషనల్ దళిత్ జేఏసీ జాతీయ అధ్యక్షుడు జాన్ మాన్యు తెలిపారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన నూరెర్డి ట్రిలోర్ 2009లో హైదరాబాద్ నుంచి భోగాపురం ప్రాంతానికి వచ్చి రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు ప్రారంభించినట్టు చెప్పారు. భోగాపురం, పూసపాటిరేగ, జెంకాడ, నెల్లిమర్ల, విజయనగరంలో పెద్దఎత్తున భూములు సేకరించినట్టు తెలిపారు. జీఏటా భూములు భువిపృష్ఠలో ప్రైవేట్ భూములుగా మారే అవకాశాన్ని ముందుగానే గుర్తించి రైతులకు అడ్వాన్సులు చెల్లించి వందల ఎకరాల భూములపై ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. రెవెన్యూ అధికారుల సహకారంతో అప్పిన్ భూములకు ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్లు పొందినట్టు, ఈ ప్రక్రియలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందనే ఆరోపణలు కూడా ఉన్నాయన్నారు. భోగాపురం పరిసర ప్రాంతాల్లో జారీ చేసిన ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్లపై ప్రత్యేక విచారణ చేపట్టాలన్నారు. దీని వెనుక ప్రభుత్వ పెద్దలు, అధికారుల హస్తం ఉందని ఆరోపించారు.

## మానసిక ఆసుపత్రిలో రోగి ఆత్మహత్య

- టాయిలెట్‌లో ఉరివేసుకుని మృతి
- కేసు నమోదు చేసిన త్రీటౌన్ పోలీసులు

బీఎన్‌రోడ్డు: ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ గుర్తు తెలియని రోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మతిస్థిమితం లేని ఒక వ్యక్తిని శనివారం పెందుర్తి పోలీసులు రక్షించి, చికిత్స నిమిత్తం చిన్నవాల్తేరులోని ప్రభుత్వ మానసిక ఆసుపత్రికి తరలించారు. ఆక్కడ అతడిని వార్డులో చేర్చి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే, సోమవారం సదరు రోగి వార్డులోని బాయిలెట్‌లో కి వెళ్లి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కొంతసేపటి తర్వాత సిబ్బంది గమనించి త్రీటౌన్ పోలీసులకు సమాచారం అందించగా, వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హోంమంత్రి పదవికి అనిత అనర్హురాలు

- రెండేళ్లలో వ్యక్తిగత దూషణలు చేయడమే హోంమంత్రి డ్యూటీ
- మాజీ సీఎం జగన్‌ను, మాజీ మంత్రిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు
- అనితకు గుడివాడ అమర్‌నాథ్ గురించి మాట్లాడే అర్హత లేదు
- వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నేతలు పల్లా చినతల్లి, శ్రీదేవివర్మ మండిపాటు

మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మహిళా నేతలు పల్లా చినతల్లి, జి.శ్రీదేవి వర్మ, చిత్రంలో వెంకట సత్య, పార్వతి

మహారాణిపేట: రాష్ట్ర హోంమంత్రి పదవిని నిర్వహించడానికి వంగలపూడి అనిత ఏమాత్రం అర్హురాలు కాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నేతలు పల్లా చినతల్లి, శ్రీదేవివర్మ ధ్వజమెత్తారు. సోమవారం మల్లిలపాలెంలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, అనిత హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో మహిళ భద్రత, శాంతిభద్రతలను పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. కేవలం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు.

**సొంత నియోజకవర్గంలోనే భద్రత శూన్యం :** హోంమంత్రి అనిత తన సొంత నియోజకవర్గంలోనే శాంతిభద్రతలను కాపాడలేక పోతున్నారని ఆరోపించారు. అక్కడ జ్ఞానేశ్వర్ అనే మాజీక్షే చిన్నారి కనిపించకుండా పోయి 10 రోజులు దాటినా ప్రభుత్వం అప్పటివరకు కుటుంబానికి విశాఖ జిల్లాలో దళాబ్దాల రాజకీయ చరిత్ర ఉందని గర్వ చేశారు. ఆటువంటి కుటుంబ నేపథ్యం ఉన్న నేతను అవమానించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

**ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే..**

రాష్ట్రంలో నిరుద్యోగం, నిత్యావసర ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, మహిళలకు భద్రత లేకపోవడం, సంక్షేమ పథకాల వైఫల్యాలు వంటి అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వీటన్నింటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కూటమి ప్రభుత్వం, హోంమంత్రి అనిత వైఎస్సార్‌సీపీ నేతలపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. అమర్‌నాథ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను హోంమంత్రి అనిత వెంటనే తమపం పరంగా కూటమి, ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జియ్యూరి వెంకట సత్య, జిల్లా అంగీకారీ విభాగం ఉపాధ్యక్షురాలు ఐప్పిలి పార్వతి పాల్గొన్నారు.

## నేవల్ అధికారి భార్య బలవన్మరణం



మృతురాలు ధర్తి దాబీ

మల్కాపురం: ఒక నేవల్ ఉన్నతాధికారి భార్య ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేవల్ కమాండర్ విశాల్ దాబీ, ఆయన భార్య ధర్తి దాబీ గత కొంత కాలంగా నేవల్ పార్కులోని క్వార్టర్ నంబర్-3లో నివాసముంటున్నారు. ఆదివారం రాత్రి భర్త విశాల్ విధులకు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ధర్తి దాబీ తన గదిలోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం స్టానిక ఎంవీఎస్ కల్యాణి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మల్కాపురం పోలీసులు సోమవారం ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి శరీరంపై ఎలాంటి గాయాలు లేవని ప్రాథమికంగా గుర్తించారు. కేసు నమోదు చేసి ఆమె మరణానికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.